# పోచారం జన్మదినం సందర్భంగా బరంగ్ ఏడ్గిలో పండ్ల పంపిణీ





**బీర్కూర్, ఫిబ్రవరి 10(డిడి9 వార్త):** కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలం బరంగ్ ఏడ్గి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి జన్మదినం సందర్భంగా మంగళవారం పిల్లలకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు గోండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, పోచారం శ్రీనివాస్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, చల్లగా జీవించాలని ఆకాంక్షించారు. బాన్సువాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత పోచారానికే దక్కుతుందన్నారు.

బరంగ్ ఏడ్గి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ప్రహరీ గోడ అవసరం ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ నాయకుల దృష్టికి తీసుకురాగా, వెంటనే పోచారం శ్రీనివాస్ రెడ్డితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని నాయకులు హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ గోండ్ల రాజు, నాయకులు కాదేపురం గంగారాం, గాజుల పండరి, కుమ్మరి గంగారాం, కుర్మ నాగు గౌండ, ఇందూర్ గజేందర్, బోయి లాలయ్య, బసప్ప, మెక్క సాయిలు, నీరడి రాములు, గైని సాయిలు, బోయి సాయిలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్, ఉపాధ్యాయులు గాజుల సంతోష్, నాగమణి, మారోతి, గైని సంతోష్, అంగన్వాడీ టీచర్ అమృత, ఆయా కుమ్మరి గిర్మవ్వ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా అమ్ముతున్న దేశి దారు



**ఆదిలాబాద్ జిల్లా బోథ్ : ( డిడి 9 వార్త ) :** దేశీదారు అమ్ముతున్న వ్యక్తి పై కేసు నమోదు 115 దేశీదారు బాటిల్స్ సీజ్ కచ్చితమైన సమాచారం మేరకు నేరడి గొండ మండలం లోని రాజుల తండా గ్రామం లో సోదాలు నిర్వహించాగా సబ్లె విజ్ఞాన్ సింగ్ తండ్రి రతన్ సింగ్ అనే వ్యక్తి మహారాష్ట్ర కి చెందిన దేశీదారు బాటిల్స్ అమ్ముతూ పట్టుబడ్డారు మొత్తం 115 (90 ఎమ్మెల్ ) బాటిల్స్ లభించినాయి. సబ్లె విజ్ఞాన్ సింగ్ వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ ఎండి జుల్ఫీకర్ అహ్మద్ తెలిపినారు ఈ దాడులలో ట్రైనీ సబ్ ఇన్ స్పెక్టర్ వి శ్రీనివాస్, సిబ్బంది కార్తీక్, మొహమ్మద్, అరుణ, మంజుల పాల్గొన్నారు. ఎవరైనా గంజాయి, బెల్లం, పటిక, దేశీ దారు, గుడుంబా కలిగి ఉన్న, అమ్మిన, రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపినారు.

# ఏటా మాదిరి మహాశివరాత్రి వేడుకలు15 వ తేది రాత్రి జాగరణ




**బజార్ హత్నూర్, ఫిబ్రవరి 10(డిడి9వార్త):-** బజార్ హత్నూర్ మండల కేంద్రం లోని పురాతన శివాలయం లో ఏటా మాదిరిగా ఈ నెల 15వ తేదీ రాత్రి మహా శివరాత్రి ఉత్సవాలు జరుపబడునని, ఆ రోజు జాగరణ కార్యక్రమం ఉంటుందని శివాలయం కమిటీ మంగళవారం తెలిపారు. ఆదివారం రాత్రి 8గంటలకు శివ పార్వతుల కళ్యాణ ఉత్సవ కార్యక్రమం ఉంటుంది. కళ్యాణ ఉత్సవశీలలో పాల్గొను వారు పేర్లు నమోదుచేయించుకోవాలని, అదేవిదంగా రాత్రి 11.45 గంటల నుంచి 12.15 గంటల వరకు లింగాభి షేకం ఉంటుందన్నారు. జాగరణ అనంతరం భజన, సంకీర్తన తదితర అధ్యాత్మిక కార్యక్రమం, మరుసటి రోజు అయినా సోమవారం రోజు మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలు జరుపబడునని కమిటీ తెలిపింది. ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని, ఎవరైనాభక్తులు ఈ కార్యక్రమం విజయవంతం అగుటకు తమవంతుఆర్థిక, వస్తురూపేణాసహాయంచేయా అని భావించిన వారు సహకారం అందించగలరని కోరారు.

# సబ్సిడీ వ్యవసాయ పరికరాలకు రైతులు దరఖాస్తులు సమర్పించండి

-ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి
-మొబైల్ నెంబర్ అప్డేట్ లేని వాళ్ళు క్లస్టర్ ఏఈఓ వద్ద నమోదు చేయించుకోవాలి
-వ్యవసాయ మండల అధికారి మహమ్మద్ సౌద్



**బజార్ హత్నూర్, ఫిబ్రవరి 10(డిడి9వార్త న్యూస్):-** బజార్ హత్నూర్ మండలం లోని వ్యవసాయ రైతుల కోసం సబ్సిడీ పై వ్యవసాయ యంత్రికరణ పథకం కింద మండలం లోని వ్యవసాయ శాఖలో అందుబాటులో ఉన్నవని వాటి కోసం రైతులు దరఖాస్తులుసమర్పించుకోవాలని బజార్ హత్నూర్ వ్యవసాయ అధికారి మహమ్మద్ సౌద్ తెలిపారు. బ్యాటరీ,ఫుట్, మ్యాన్యూవల్ స్ప్రేయర్లు,పవర్ నాప్సాక్ స్ప్రేయర్లు, రోటావేటర్లు,సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్లులు,కల్టీ వేటర్లు,పవర్ వీడర్లు,బ్రష్ కట్టర్లు,పవర్ టిల్లర్లు, మక్కా సెల్లర్లు,తదితరాలు అందుబాటులో ఉన్నాయన్నారు.వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద మండలానికి వివిధ రకాల వ్యవసాయ పరికరాలు (బ్యాటరీ/ఫుట్/మాన్యువల్ స్ప్రేయర్లు, పవర్ నాప్సాక్ స్ప్రేయర్లు, రోటావేటర్లు, సీడ్ కమ్ ఫర్టిలైజర్ డ్రిల్లులు, కల్టివేటర్లు, పవర్ వీడర్లు, బ్రష్ కట్టర్లు, పవర్ టిల్లర్లు, మక్క షెల్లర్లు తదితరాలు) అందుబాటులోఉన్నాయి. మహిళా రైతులకు, ఎస్ సి, ఎస్ టీ రైతులకు 50%సబ్సిడీ, మిగిలిన వారికి 40%సబ్సిడీ ఉంటుందని అన్నారు. ఈ పరికరాలను సబ్సిడీపై పొందేందుకు అర్హత గల రైతులు దరఖాస్తు చేసుకోవాల్సిందిగాకోరారు. ఆసక్తి గల రైతులు తమ సమీపంలోని వ్యవసాయ విస్తరణాధికారి (ఏఈఓ) /మండల వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించి వెంటనే దరఖాస్తు చేసుకోవాలన్నారు. అదేవిదంగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకొని రైతులు వెంటనే క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద చేయించుకోవచ్చన్నారు. ఆర్ఓఎఫ్ఆర్ పట్టాఉన్న రైతులు కూడా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చునని చెప్పారు. మొబైల్ నెంబర్ అప్డేట్ చేసుకొని వాళ్ళు అప్డేట్ చేసుకోవాలన్నారు.

# నిర్భయంగా ఓటు వేయండి :జిల్లా కలెక్టర్, సీపీ పిలుపు

- 4 మున్సిపాలిటీలు.. 146 వార్డులు.. 714 మంది అభ్యర్థుల భవితవ్యం నేడు నిర్ణయం
- జిల్లా వ్యాప్తంగా 4.95 లక్షల మంది ఓటర్లు.. 729 పోలింగ్ కేంద్రాలు
- గట్టి భద్రత మధ్య పంపిణీ కేంద్రాల నుండి సామగ్రి తరలింపు



**నిజామాబాద్ జిల్లా, 10ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన ఓటు హక్కును వినియోగించుకోవడానికి నిజామాబాద్ జిల్లా ప్రజలు సిద్ధమయ్యారు. జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల్లో బుధవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా, బెదిరింపులకు భయప డకుండా ఓటర్లు తమ ప్రతినిధులను ఎన్నుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య విజ్ఞప్తి చేశారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు ఎన్నికల సన్నద్ధతను వివరించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కోసం జిల్లా యంత్రాంగం పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతోంది. నిజామాబాద్ కార్పొరేషన్ 60 డివిజన్ల పరిధిలోని 3,48,116 మంది ఓటర్ల కోసం 488 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు. మున్సిపాలిటీల వారీగా బోధన్లో 111, ఆర్మూర్లో 106, భీంగల్లో 24 కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 4,375 మంది పోలింగ్ సిబ్బందిని నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో 875 మంది పీఓలు, 875 మంది ఏపీఓలతో పాటు 2625 మంది ఓపీఓలు విధులు నిర్వర్తిస్తారు. వీరందరికీ చెక్ లిస్ట్ ప్రకారం సామాగ్రిని అందజేసి, బస్సుల ద్వారా ఆయా కేంద్రాలకు తరలించారు. ఎన్నికల నేపథ్యంలో ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య కట్టుదిట్టమైన భద్రా చర్యలు చేపట్టారు. 1370 మంది పోలీసు సిబ్బందితో పాటు 70 మంది సీఐలు, 70 మంది ఎస్ఐలు రంగంలోకి దిగారు. అదనంగా మూడు ప్లాటూన్ల సాయుధ బలగాలను జిల్లాకు రప్పించారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక కేంద్రాలను గుర్తించి, అక్కడ అదనపు బలగాలను మోహరించారు. కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా వెబ్ క్యాస్టింగ్ దృశ్యాలను నిరంతరం పర్యవేక్షిస్తారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వారిపై, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై ఐటీ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు. ఇప్పటికే 67 లైసెన్స్డ్ ఆయుధాలను డిపాజిట్ చేయించడంతో పాటు పాత నేరస్థులను బైండోవర్ చేశారు.

ప్రజలు ఓటు వేయడానికి వచ్చేటప్పుడు 13 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకదాన్ని చూపాల్సి ఉంటుంది. ఇప్పటికే 88 శాతం ఓటరు స్లిప్పుల పంపిణీ పూర్తయిందని, మిగిలినవి మంగళవారం సాయంత్రం లోపు పూర్తి చేస్తామని కలెక్టర్ వివరించారు. ముఖ్యంగా పోలింగ్ కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, ద్రవ పదార్థాలను నిషేధించారు. సాయంత్రం 5 గంటల లోపు క్యూ లైన్లో నిలబడిన ప్రతి ఓటరుకూ ఓటు వేసే అవకాశం కల్పిస్తామని అధికారులు స్పష్టం చేశారు. ఈ నెల 11న పోలింగ్ ముగిసిన వెంటనే బ్యాలెట్ పెట్టెలను స్ట్రాంగ్ రూమ్‌లకు తరలిస్తారు. 13వ తేదీన ఓట్ల లెక్కింపు జరిపి, అదే రోజు విజేతలను ప్రకటిస్తారు. ఆ తర్వాత 16వ తేదీన మేయర్, డిప్యూటీ మేయర్, చైర్మన్ల ఎంపిక కోసం ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని కలెక్టర్ వెల్లడించారు.

# ఆర్మూర్, భీంగల్ కేంద్రాలను తనిఖీ చేసిన సీపీ సాయి చైతన్య





**నిజామాబాద్ జిల్లా, 10ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతియుత వాతావరణంలో పోలింగ్ నిర్వహించేందుకు పోలీసులు అన్ని చర్యలు తీసుకుంటున్నారు. నేడు జరగనున్న ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించేందుకు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య మంగళవారం ఆర్మూర్ మరియు భీంగల్ పట్టణాల్లో పర్యటించారు. ఆర్మూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, భీంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాలను సి.పి. క్షుణ్ణంగా పర్యవేక్షించారు. బ్యాలెట్ బాక్సుల భద్రత విషయంలో రాజీ పడకూడదని, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా వాతావరణం ఉండాలని, అక్కడ అనవసరంగా ప్రజలు గుమిగూడకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ పర్యటనలో ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాలవ్య, ఏసీపీలు వెంకటేశ్వర్ రెడ్డి, రాజశేఖర్, మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్, స్థానిక సి.ఐలు, ఎస్సైలు మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలని సి.పి. పిలుపునిచ్చారు.

# ఉపాధి, ఇందిరమ్మ ఇళ్ల పనుల పరిశీలన





**బోధన్, నిజామాబాద్ జిల్లా, 10ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** సాలూర మండల పరిధిలోని పలు గ్రామాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను ఎంపీడీఓ శ్రీనివాస్ మంగళవారం ముమ్మరంగా తనిఖీ చేశారు. సాలంపాడ్, సాలూరా క్యాంప్ మరియు సాలంపాడ్ క్యాంప్ పరిసరాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులకు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ముందుగా ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లిన అధికారులు, మస్టర్ రోల్స్, పని నాణ్యతను తనిఖీ చేశారు. కూలీలకు కల్పించాల్సిన సౌకర్యాల గురించి ఆరా తీశారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ దశలను పరిశీలిస్తూ.. పేదల కలల సౌధాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్మాణాల్లో ఎక్కడా రాజీ పడకూడదని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో సాలంపడ్ పంచాయతీ కార్యదర్శి హరిత, సాలంపడ్ క్యాంప్ పంచాయతీ కార్యదర్శి రఘుపతి రెడ్డి పాల్గొన్నారు. వారితో పాటు ఫీల్డ్ అసిస్టెంట్ షాదుల్లా, కారోబార్ శివయ్య ఇతర సిబ్బంది పాల్గొన్నారు. అభివృద్ధి పనుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు.

# యాద్గార్‌పూర్‌లో రూ.20 లక్షల అభివృద్ధి పనులకు భూమి పూజ





**పోతంగల్, ఫిబ్రవరి 10 (డీడీ9 వార్త):** నిజాంబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రానికి చెందిన యాద్గార్‌పూర్ గ్రామ శివారులోని కొండలవాడి దారిలో మూడు చోట్ల కల్వర్టుల నిర్మాణానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.10 లక్షల నిధులతో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా, ఎస్సీ సబ్ ప్లాన్ గ్రాంట్ ద్వారా మంజూరైన మరో రూ.10 లక్షల నిధులతో గ్రామంలో సీసీ రోడ్డు మరియు సీసీ డ్రైనేజీ కల్వర్టు నిర్మాణ పనులకు కూడా భూమి పూజ చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ షేక్ గౌస్, ఉపసర్పంచ్ టాక్లి పెద్ద లాలయ్య పాల్గొన్నారు. అలాగే పంచాయతీ కార్యదర్శి ఎం. సునంద, ఫీల్డ్ అసిస్టెంట్ సరోజ, వార్డు మెంబర్ గడ్డం లాలయ్య, మాజీ సర్పంచ్ గడ్డం కృష్ణకుమార్, మాజీ ఉపసర్పంచ్లు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మున్సిపల్ పోలింగ్ కు సర్వం సిద్ధం

- నేడే ఓటింగ్: ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు
- డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి
- ప్రతి కేంద్రంపై వెబ్‌కాస్టింగ్ నిఘా.. ప్రలోభాలకు తావులేదు








**బోధన్, నిజామాబాద్ జిల్లా, 10ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నగారా తుది ఘట్టానికి చేరుకుంది. బుధవారం జరగనున్న పోలింగ్ ప్రక్రియను నిష్పక్షపాతంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. మంగళవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ అంకిత్, ఎన్నికల పరిశీలకులు సత్యనారాయణ రెడ్డితో కలిసి బోధన్ పట్టణం లోని పాలిటెక్నిక్ కళాశాల, విజయ మేరీ హైస్కూల్‌లోని పంపిణీ కేంద్రాలను సందర్శించారు. సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరును కలెక్టర్ స్వయంగా పర్యవేక్షించారు. చెక్ లిస్ట్ ప్రకారం బ్యాలెట్ బాక్సులు, ఇతర సామగ్రిని సరిచూసుకోవాలని అధికారులను ఆదేశించారు. "ఎక్కడా రీ-పోలింగ్ కు ఆస్కారం లేకుండా విధులు నిర్వహించాలి. ఓటింగ్ గోప్యతను కాపాడటంలో ఏమరపాటు వద్దు" అని ఆమె సిబ్బందిని హెచ్చరించారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఓటరు స్లిప్పులు, సీరియల్ నంబర్ల కోసం బి.ఎల్.ఓ లతో సహాయక కేంద్రాలు. ప్రతి కేంద్రంలో వైద్య సిబ్బందితో పాటు ప్రథమ చికిత్స కిట్లు. వీల్ చైర్లు, ర్యాంపుల సౌకర్యం. తాగునీరు, నీడ కోసం షామియానాలు ఏర్పాటు చేశారు. ఎన్నికల అక్రమాలకు తావులేకుండా జిల్లావ్యాప్తంగా 48 గంటల 'సైలెన్స్ పీరియడ్' నిబంధనలను కట్టుదిట్టం చేశారు. ప్రతి పోలింగ్ కేంద్రం నుంచి లైవ్ వెబ్‌కాస్టింగ్ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. సాయంత్రం 5 గంటల లోపు క్యూలైన్‌లో నిలబడ్డ వారందరికీ టోకెన్లు జారీ చేసి, ఓటు వేసే అవకాశం కల్పిస్తామని స్పష్టం చేశారు. పోలింగ్ ముగిసిన వెంటనే బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన పోలీసు భద్రత మధ్య స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించనున్నారు. ఓటర్లు నిర్భయంగా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి పిలుపునిచ్చారు.

# బోధన్‌లో సీపీ తనిఖీలు

- పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు
- వృద్ధులకు సహకరించాలి.. సిబ్బందికి ఆదేశం
- ప్రజలు గుమిగూడితే కఠిన చర్యలు





**బోధన్, నిజామాబాద్ జిల్లా, 10ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బోధన్ పట్టణంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. మంగళవారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య బోధన్ పట్టణంలోని పలు సమస్యాత్మక ప్రాంతాల్లో పర్యటించి, పోలింగ్ కేంద్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ధ్యాకం గల్లి, గ్రామచావిడి, శకర్ నగర్‌లోని మధుమలాంచ ఉన్నత పాఠశాల, బస్తీ దవఖానాలో ఏర్పాటు చేసిన కేంద్రాలను ఆయన సందర్శించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ప్రజలు గుంపులుగా చేరితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ తూచా తప్పకుండా పాటించాలి. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా నిఘా ఉంచామని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన స్పష్టం చేశారు. పోలింగ్ విధుల్లో ఉన్న సిబ్బందికి సీపీ కీలక సూచనలు చేశారు. ఓటు వేయడానికి వచ్చే ప్రజలతో, ముఖ్యంగా వృద్ధులతో సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి. వృద్ధులకు, దివ్యాంగులకు వీల్ చైర్లు అందు బాటులో ఉంచి, వారు సులభంగా ఓటు వేసేలా సహకరించాలి. పోలింగ్ కేంద్రం పరిసరాల్లో అపరిచిత వ్యక్తులు కని పిస్తే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలి. ఈ పర్య వేక్షణలో బోధన్ ఏసీపీ పి. శ్రీనివాస్, సీఐడీ ఏసీపీ రఘునాథ్, ఎస్‌హెచ్‌ఓ వెంకట్ నారాయణ, రుద్రూర్ సీఐ శ్రీకృష్ణ మరియు ఇతర పోలీస్ అధికారులు, ఎన్నికల పరిశీలకులు పాల్గొన్నారు.

# కొత్తపల్లిలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు





**కోటగిరి, ఫిబ్రవరి 10 (డీడీ9 వార్త):** రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను కోటగిరి మండలం కొత్తపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని సహకార సంఘ ఆవరణలో కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు స్వీట్లు, అరటిపండ్లను పంపిణీ చేశారు. అలాగే ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినీ-విద్యార్థులకు పెన్నులను పంపిణీ చేయగా, అంగన్వాడీ కేంద్రంలోని ప్రీ-ప్రైమరీ చిన్నారులకు పలకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వడిత్య కమల బాయి, గ్రామపంచాయతీ సభ్యులు వెలుతుర్ల పార్వతి, కొండారెడ్డి, కోటగిరి సతీష్ కుమార్, మాజీ సొసైటీ డైరెక్టర్ అశోక్ రెడ్డి, పులిచర్ల లక్ష్మారెడ్డి, మాజీ ఏఎంసీ డైరెక్టర్ కోటగిరి సుదర్శన్, పుప్పల సాయిలు, పుప్పల సైదయ్య, ఇట్టే గంగారం, రేణి సాయిలు, గంగారం పోచయ్య, సాలూరి పెద్ద రాజన్న, మూలే రమణారెడ్డి, పులిచర్ల అశోక్ రెడ్డి, మాదెం సాయిలు తదితర యువకులు, గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పోచారం జన్మదినం సందర్భంగా బరంగ్ ఏడ్గిలో పండ్ల పంపిణీ





**బీర్కూర్, ఫిబ్రవరి 10(డిడి9 వార్త):** కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలం బరంగ్ ఏడ్గి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి జన్మదినం సందర్భంగా మంగళవారం పిల్లలకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు గొండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, పోచారం శ్రీనివాస్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, చల్లగా జీవించాలని ఆకాంక్షించారు. బాన్సువాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత పోచారానికే దక్కుతుందన్నారు. బరంగ్ ఏడ్గి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ప్రహరీ గోడ అవసరం ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ నాయకుల దృష్టికి తీసుకురాగా, వెంటనే పోచారం శ్రీనివాస్ రెడ్డితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ గొండ్ల రాజు, నాయకులు కాదేపురం గంగారాం, గాజుల పండరి, కుమ్మరి గంగారాం, కుర్మ నాగు గొండ, ఇందూర్ గజేందర్, బోయి లాలయ్య, బసప్ప, మెక్క సాయిలు, నీరడి రాములు, గైని సాయిలు, బోయి సాయిలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్, ఉపాధ్యాయులు గాజుల సంతోష్, నాగమణి, మారోతి, గైని సంతోష్, అంగన్వాడీ టీచర్ అమృత, ఆయా కుమ్మరి గిర్మవ్వ తదితరులు పాల్గొన్నారు.

బజార్హత్నూర్ తపాల కార్యాలయమును తనిఖీ చేసిన ఆదిలాబాద్

# ఉమ్మడి జిల్లా తపాలాధికారి గుంపు స్వామి



**బజార్ హత్నూర్, ఫిబ్రవరి 10(డిడి9వార్త):-** బజార్హత్నూర్ మండల కేంద్రంలోని శాఖ తపాల కార్యాలయం ను మంగళవారం రోజు ఆదిలాబాద్ ఉమ్మడి డివిజన్ తపాలా అధికారి గుంపు స్వామి ఆకస్మికతనిఖి చేశారు. పలు రికార్డులు పరిశీలించారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ తపాల శాఖ లోని వివిధ రకాల పథకాలు ప్రజలకు ఉపయోగపడేవి మండలంలోని ప్రతీ గ్రామం గడపగడపకు చేరవేయాలని సిబ్బందికి సూచించారు. ఉదాహరణకు పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, ఆర్పిఎల్ఐ ఇన్సూరెన్స్,చిన్న మొత్తాలా పొదుపు,సేవింగ్ అకౌంట్,ఎస్బి, ఆడపిల్లల సాధికారతకు ప్రత్యేకంగా సుకన్య యోజన పథకం, పథకాల వల్ల లాభాల విషయం ప్రజలకు చేరవేయాలని హైదరాబాద్ జిల్లా నుంచి వచ్చిన తపాలా అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి గుంపు స్వామి, స్టెనో వెంకటేష్, ఎం ఓ మునీర్, బజార్ హత్నూర్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ భాగ్యశ్రీ సిబ్బంది పాల్గొన్నారు.

# అడవిలో పెద్ద పులి అలజడి ప్రజలు అప్రమత్తం గా ఉండాలి




**ఆదిలాబాద్ జిల్లా బోథ్: ( డిడి 9 వార్త ) :** బోథ్ అటవీ క్షేత్ర పరిధిలో పెద్దపులి, చిరుత పులి సంచారం ఉన్నందున మారుమూల ప్రాంతంలో నీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆదిలాబాద్ జిల్లా అటవీ అధికారి ప్రశాంత్ బాజీరావు పాటిల్ ,ఇచ్చోడ ఎఫ్డిఓ . విశ్వనాథ్,బుసరెడ్డి పేర్కొన్నారు. రెండు రోజుల క్రితం పుణ్యానాయక్ తండ గ్రామానికి చెందిన పవార్ సక్రుకు చెందిన ఆవుపై చిరుత దాడి చేసి చంపిందని ఈ విషయంపై అదిలాబాద్ డిఎఫ్.ఓ ప్రశాంత్ బాజీరావు పాటిల్ , ఇచ్చోడ ఎఫ్డిఓ చిన్న విశ్వనాథ్ , భూసరెడ్డి. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు విషయాలు తెలుసుకున్నారు. చిరుతల సంచారం ఎక్కువగా ఉన్నందున పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు . అడవిలోకి ఎవరు వెళ్ళవద్దని , పంట చేలోకి వెళ్లే రైతులు సమూహంగా వెళ్లలని ఒంటరిగా వెళ్ళవద్దు అన్నారు. అదేవిధంగా పంట పొలాల్లో విద్యుత్ కంచె ,వల లు పెట్ట వద్దన్నారు . అలాంటి వారి పట్ల కఠినంగా వ్యవహరించావలసి వస్తుందని హెచ్చరించారు. మృగాల భారీనా పడి చనిపోయిన పశువుల యజమానులకు నష్టపరిహారం సకాలంలో అందజేస్తామన్నారు.

# ఎన్నికల విధుల్లో రాజీ పడొద్దు : సీపీ సాయి చైతన్య





**నిజామాబాద్ జిల్లా, 10ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ సిబ్బంది అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని, విధుల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావుండకూడదని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్యఆదేశించారు. మంగళవారం జిల్లా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వేదికగా నిజామాబాద్ డివిజన్ పరిధిలో ఎన్నికల విధులు నిర్వహించే పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ నిష్పక్షపాతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఎలాంటి ప్రలోభాలకు లోనుకావద్దు, బంధుప్రీతికి ఆస్కారం ఇవ్వకూడదు. ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని సూచించారు. ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ తూచా తప్పకుండా పాటించాలని, ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు జరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే ఉన్నతాధికారులకు చేరవేయాలని ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కోసం సివిల్ పోలీసులతో పాటు టీఎస్ఎస్పీ, ఎక్సైజ్, ఫారెస్ట్ విభాగాల సిబ్బందిని మరియు ఎన్.సి.సి క్యాడెట్లను సమన్వయం చేస్తున్నట్లు తెలిపారు. ఈ బ్రీఫింగ్ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) జి. బస్వా రెడ్డి, నిజామాబాద్ ఏసీపీ బి. ప్రకాష్, ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ, సీఐడీ ఏసీపీ రాజా వెంకటరెడ్డి, రామకృష్ణ పలువురు సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# లక్ష్మీనరసింహ ఫర్టిలైజర్ ఎదుట రైతుల ఆందోళన




**కోటగిరి, ఫిబ్రవరి 10(డిడి9 వార్త):** కోటగిరి మండలంలో ఉన్న ప్రైవేటు శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఫర్టిలైజర్ కార్యాలయం ఎదుట రైతులు తీవ్ర ఆందోళనకు దిగారు. యూరియా కోసం ఉదయం నుంచి గంటల తరబడి ఎదురు చూసినప్పటికీ సరఫరా లేకపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫర్టిలైజర్ నిర్వాహకులు కార్యాలయానికి తాళం వేసి వెళ్లిపోవడంతో రైతులు రోడ్డుపైకి వచ్చి నిరసన తెలిపారు. సాగు పనుల కీలక సమయంలో యూరియా అందకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు వాపోయారు. వ్యవసాయ శాఖ అధికారులు, ప్రైవేటు ఫర్టిలైజర్ నిర్వాహకుల మధ్య సరైన సమన్వయం లేకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆరోపించారు. అధికారుల నిర్లక్ష్యం రైతుల పాలిట శాపంగా మారిందని, కమిట్‌మెంట్ లేకుండా వ్యవహరిస్తూ రైతులకు తీరని అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. యూరియా కొరతను వెంటనే పరిష్కరించి సరఫరా చేయాలని రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

